# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.16.10.2025.**

## కొట్లాట కేసులో నిందితులకు "6 నెలల సాధారణ జైలు శిక్ష" మరియు జరిమానా విధించిన న్యాయస్థానం.

ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధి లోని మాచవరం పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైం.నెంబర్ 97/2022 సెక్షన్ 324 r/w 34IPC కేసులో నిందితులైన విజయవాడ మాచవరం ఎస్.ఆర్.ఆర్.కళాశాల సెంటర్ ఏరియాకు చెందిన వడ్డాది పద్మ (41 సం.), వడ్డాది ఏడుకొండలు (46 సం) మరియు పాటిబండ్ల చిన్నమ్మ (41 సం) లపై నేరం ఋజువైనందున ది.**16.10.2025** వ తేదీన గౌరవనీయులైన 1వ అడిషనల్ చీఫ్ జ్యూడిష్యల్ మెజిస్ట్రేట్ శ్రీ ఎం.ఎస్.కరీముల్లా గారు నిందితులకు ఒకొక్కరికి 6 నెలల సాధారణ జైలు శిక్ష మరియు రూ.500/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేస్ కు సంబంధించి ఫిర్యాది మాచవరం పోలీసు స్టేషన్ పరిదిలోని ఎస్.ఆర్.ఆర్.కళాశాల సమీపంలో తన కుటుంబంతో కలిసి జీవిస్తున్నట్లు ఫ్రిర్యాది ఆడబిడ్డ చిన్నమ్మ, తోడికోడలు పద్మ మరియు తన మరిది అయిన ఏడుకొండలు కలిసి నీళ్లు పట్టుకునే విషయంలో ఫిర్యాదిని కొట్టి గాయపరిచినట్లు కావున సదరు ఘటనపై విచారించి తగు చర్య తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదుపై అప్పటి మాచవరం అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీమతి ఎన్.డి. కృపావరం గారు క్రైం.నెంబర్ 97/2022 సెక్షన్ 324 R/W 34 IPC గా కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు.

సదరు సంఘటనపై దర్యాప్తు అనంతరం ది.**17.03.2022** వ తెదిన అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపెట్టడం జరిగింది.

విచారణ అనంతరం పైన తెలిపిన కేసులో నిందితులైన విజయవాడ మాచవరం ఎస్.ఆర్.ఆర్.కళాశాల సెంటర్ ఏరియాకు చెందిన వడ్డాది పద్మ (41 సం.), వడ్డాది ఏడుకొండలు (46 సం)మరియు పాటిబండ్ల చిన్నమ్మ (41 సం) లపై నేరం ఋజువైనందున ది.**16.10.2025** వ తేదీన గౌరవనీయులైన 1వ అడిషనల్ చీఫ్ జ్యూడిష్యల్ మెజిస్ట్రేట్ శ్రీ ఎం.ఎస్. కరీముల్లా గారు నిందితులకు ఒకొక్కరికి 06 నెలల సాధారణ జైలు శిక్ష మరియు రూ.500/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అస్సిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి వై.సత్యవాణి గారు, సి.యమ్.ఎస్. ఇన్స్పెక్టర్ శ్రీ జగదీశ్వర రావు గారు, మాచవరం ఇన్స్పెక్టర్ శ్రీ సి.హెచ్.ప్రకాష్ గారు, మరియు సి.యమ్.ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 07 మంది సాక్షులను విచారించడం జరిగింది.

*** * ***